




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 20-2-2026 | పేజీలు : 10


# మొగలు గుండెల్లో వణుకు పుట్టించిన యోధుడు ఛత్రపతి శివాజి





2లో











3లో



2లో



## గిరిజనులకు, లంబాడాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

మెదక్ ఏం ఎల్ ఏ
డా: మైనంపల్లి
రోహిత్ రావు

## జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సరికాదు

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు, జిల్లా కలెక్టర్ కు కౌన్సిలర్ స్రవంతి రవి కిరణ్ ఫిర్యాదు

జహీరాబాద్, ఫిబ్రవరి19 ( ప్రజా జ్యోతి న్యూస్ ) మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో తీవ్ర అవకతవకలు జరిగాయని, నిబంధనలకు విరుద్ధంగా సాగిన ఈ ఎన్నికను రద్దు చేసి, తిరిగి కొత్తగా ఎన్నిక నిర్వహించాలని వార్డు నంబర్ 27 కౌన్సిలర్ స్రవంతి డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం, స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావు ఆదేశాల మేరకు గురువారం ఆమె తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినిని,



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ను కలిసి రాతపూర్వక ఫిర్యాదును అందజేశారు.



## ప్రకృతి వ్యవసాయం మరియు జాతీయ ఆహార భద్రత పథకం పై అవగాహన సదస్సు

రాయికోడ్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి) మండల పరిధిలో గల అల్లాపూర్ గ్రామంలో రైతులకు మండల వ్యవసాయ అధికారిని సారిక ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మండల వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ..ప్రకృతి వ్యవసాయం యొక్క ముఖ్య ఉద్దేశ్యం మరియు లాభాలను సవివరంగా వివరించారు.జీవామృతం,గణామృతం,పంచగవ్యా,దశపర్ని కషాయం,బయోచార్ యొక్క తయారీ విధానం మరియు వాడకంపై శిక్షణ జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా వచ్చిన శనగ మరియు జొన్న పంటల యొక్క సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన ఫాస్పరస్ ఆధారిత బ్యాక్టీరియా,వేప నూనె,ట్రైకోడర్మా విరీడీ,ఛీూఖ యొక్క వాడకం మరియు లాభాలపై అవగాహన క్రిషి సఖీ లతో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడం జరిగింది.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సారిక,వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిల్,అర్చన, దీపిక,ఆత్మ సిబ్బంది రమేష్, గ్రామ సర్పంచ్ చరణ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

**జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్**



కొల్చారం (ప్రజాజ్యోతి ), ఫిబ్రవరి 19: యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ స్పష్టం చేశారు.గురువారం మండలంలోని పోతంశెట్టిపల్లి రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ యూరియా బుకింగ్ యాప్ గురించి వివరిస్తూ అనుమానలను నివృత్తి చేస్తూ రైతులకు అవగాహన సదస్సు కల్పించారు. అలాగే వరిలో జింకులోప లక్షణాలు గుర్తించి దానికి సలహాలు సూచనలు రైతుకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దయాకర్ గౌడ్,టెక్నికల్ ఏవో హర్ష, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ స్వేత, పోతంశెట్టిపల్లి క్లస్టర్ నిరోషా పోతంశెట్టిపల్లి ఉప సర్పంచ్ గుండు నాని,గ్రామ పెద్దలు చిట్యాల యాదయ్య, గౌరీశంకర్, నాగరాజు గౌడ్, దుర్గయ్య తిరుపతి, రాజేష్,రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

### ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు

మెదక్ (ప్రజాజ్యోతి )19 ఫిబ్రవరి 19 : మన భారతదేశ మహారాజు, హిందూ సామ్రాజ్య స్థాపకులు, మొగలు గుండెల్లో భయం పుట్టించిన యోధులు మన హిందూ జాతి ఆత్మ గౌరవం శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజు అని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు కొనియాడారు.

చత్రపతి శివాజీ జన్మదినాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మరాఠా ప్రజలలో స్వేచ్ఛా స్ఫూర్తిని రగిలించి, శక్తివంతమైన నౌకాదళాన్ని (భారత నౌకాదళ పితామహుడిగా పిలుస్తారు) అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి,మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ ,కల్కి మహారాజ్,భిక్షూ మహారాజ్,కౌన్సిలర్ సంధ్య,లక్ష్మి నారాయణ గౌడ్, మ్యాడం బాలకృష్ణ, బొద్దుల కృష్ణ,చంద్రం,గోపాల్ నాయక్,కిషన్,దేవుల, హీరాలాల్, అశోక్,శ్రీను నాయక్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

భారతమాత ముద్దుబిడ్డ హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ.

మన దేశానికి అందించిన సేవలు మరువరానివి.

విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నాగులపల్లి పవన్ కుమార్ గౌడ్.

సదాశివపేట ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి: భారతమాత ముద్దుబిడ్డ. హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ మహా రాజ్ ఆయన మన దేశానికి అందించిన సేవలు మరువరానివని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నాగులపల్లి పవన్ కుమార్ గౌడ్. కోవూరు సంగమేశ్వర్ లు అన్నారు. గురువారం చత్రపతి శివాజీ 396 వ జయంతి ఉత్సవాలను విశ్వహిందూ పరిషత్. హిందూ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని శివాజీవిగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ అతి చిన్న వయసులోనే స్వరాజ స్వప్నాన్ని అనంగా పెట్టిన వీరుడు. దేశం ధర్మం ప్రజల సంక్షేమం కోసం అన్ని పణంగా పెట్టిన మహనీయుడు . భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడు గా పేరుగాంచిన భారతమాత ముద్దుబిడ్డ. స్త్రీల ను గౌరవించి హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన గొప్ప మహానీయుడు చత్రపతి శివాజీ అని ఆయన మన అందించిన సేవలు మరువరానివి మరువ లేని అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలందరూ ముందుకు సాగాలన్నారు. ఈ జయంతి ఉత్సవాల్లో విశ్వహిందూ పరిషత్. హిందూ సంఘాలునాయకులు. పిల్లోడు విశ్వనాథం. రాచన్న స్వామి. గంటా శివయ్య. మాలిపటేల్ ప్రభు. శ్రీనివాస్. హోసన్న గారి శ్రీశైలం. శివలింగం. కృష్ణ సంగమేష్ చంద్రశేఖర్ అశోక్ స్వామి తదితర విశ్వహిందూ పరిషత్ . హిందూ సంఘాల నాయకులు.

## గిరిజనులకు, లంబాడాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

మెదక్( ప్రజాజ్యోతి) పిబ్రవరి 19: గిరిజనులకు, లంబాడాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మెదక్ ఏం ఎల్ ఏ డా: మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.మెదక్ పట్టణంలో గురువారం సేవాలాల్ జయతి కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. ఆదివాసీల కు,గిరిజనులకు, లంబాడాలకు ఇందిరమ్మ రాజ్యం లోని ప్రభుత్వం అండగా ఉంటుందని , మెదక్ నియోజకవర్గంలోని తండాల్లోని వివిధ రోడ్ల మరమ్మత్తుల కోసం రూ 8 కోట్లు ఖర్చు చేసి అబివృద్ధి పనులు చేశామన్నారు. మరింత గిరిజనుల, లంబడాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు. లంబాడా వేషధారణలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి,మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ ,కల్కి మహారాజ్,భిక్షూ మహారాజ్,కౌన్సిలర్ సంధ్య, చంద్రం,గోపాల్ నాయక్,కిషన్,దేవుల, హీరాలాల్, అశోక్,శ్రీను నాయక్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సరికాదు

జహీరాబాద్, ఫిబ్రవరి19 ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ తెలంగాణ మున్సిపాలిటీ ఎన్నికల నిబంధనలు (2020) ప్రకారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయం లో ఓటింగ్ కోసం కౌన్సిలర్ల పేర్లను ఖచ్చితంగా అక్షర క్రమంలో పిలవాలి. అక్షర క్రమం ప్రకారం తన పేరు మొదటి స్థానంలో రావాల్సి ఉండగా, రిటర్నింగ్ అధికారి నిబంధనలను పక్కనబెట్టి తమకు నచ్చిన విధంగా పేర్లను పిలిచారని స్రవంతి ఆరోపించారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి ప్రయోజనం చేకూర్చేలా ఎన్నికల అధికారులు వ్యవహ రించారని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లోపించిందని దుయ్య బట్టారు. తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019, సెక్షన్ 14(3), రూల్ 4 నిబంధనలను రిటర్నింగ్ అధికారి ఉల్లంఘించారని, తద్వారా ఈ ఎన్నిక ప్రక్రియ మొత్తం చట్టవిరుద్ధంగా మారిందని ఆమె తన ఫిర్యాదులో వివ రించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికైన మొహమ్మద్ యూనస్ ఎన్నికను తక్షణమే చెల్లనిదిగా ప్రకటించాలని పారదర్శక పద్ధతిలో మళ్ళీ కొత్తగా ఎన్నిక నిర్వహించా లని ఆమె పేర్కొన్నారు. న్యాయం జరిగే వరకు, ప్రజా స్వామ్య విలువలను కాపాడే వరకు తన పోరాటం కొనసాగుతుందని, ఈ విషయంలో ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని స్రవంతి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి..... పెద్ద శంకరంపేట శివాజీ జయంతి ఉత్సవాలు పేట మండలం మూసాపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సనాతన ధర్మా రక్షకుడు గొప్ప పోరాట యోధుడు భావితరాలకు దిక్షించే ఆయన మేఘాల సామ్రాజని ఎదిరించే హిందూ స్వరాజ మరట సామ్రాజ్యం స్థాపనలో గెరిల్లా యుద్ధ తంత్రాన్ని స్థాపనలో చేసే కుల మాత గోడలను బద్దలు కొట్టే హిందూ ముస్లింల ఐక్యత ఈ దేశానికి రక్షణ కవచం లాంటిదని తన రాజ్యంలో సముద్రాలైన వ్యక్తులను మతాలకు అతీతంగా ఉన్నంత పదవులు ఇచ్చి మత సామర్థాన్ని నెలకొల్చి అఖండ బహుజన సామ్రాజ్యాన్ని నెలకొల్చిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వారికి ఘనంగా వాళులు అర్పిస్తున్నామని కోరారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుగుణ అడివయ్య ఉపసర్పంచ్ రాజు గ్రామ శివాజీయూత్ అధ్యక్షులు మల్లేశం గంగిరెడ్డి నర్సింలు సేటు భాస్కర్ పాల్గొన్నారు.



## జై భవాని.. వీర శివాజీ.. నినాదాలతో

# మారు మ్రోగిన ఊరు వాడ

అందోలు, ఫిబ్రవరి19, (ప్రజాజ్యోతి): అందోలు మండల పరిధిలోని ఊరువాడలన్నీ జై భవాని.. వీర శివాజీ.. నినాదాలతో మారు మోగాయి. గురువారం శివాజీ జయంతిని పురస్కరించుకొని పల్లె నుంచి పట్నం దాకా.. శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కన్సాన్ పల్లి గ్రామంలో ఉదయం శివాజీ చౌక్ వద్ద భారీ సంఖ్యలో యువకులు చేరుకొని ఉత్సవ వేడుకలు జరిపారు. గ్రామ ప్రథమ పౌరురాలు సునితా మహిపాల్ శివాజీ ప్రతిమకు పూలమాలవేసి అంజలి ఘటించారు. పార్టీలకు అతీతంగా వందలాదిగా తరలివచ్చిన యువకులతో ర్యాలీ శివాజీ స్టాచ్యూ వద్ద ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా మీదుగా చర్చి కాలనీ మహంకాళి కాలనీల గుండా కొనసాగింది. ర్యాలీ ప్రారంభోత్సవం సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ గ్రామంలో గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం పెండింగ్లో ఉందని ఈసారి యువకులంతా చొరవ తీసుకొని శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన దిశగా అడుగులు వేయాలని అందుకు అవసరమైన నిధులను సమకూర్చుకనేందుకు ప్రణాళికలు వంటి అంశాల గురించి చర్చించారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత మహిపాల్, బిజెపి పార్టీ అధ్యక్షులు వని రమేష్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గజేందర్ రెడ్డి, నాయకులు కృష్ణ, రాములు, ప్రవీణ్, ఈశ్వర్, ఎంఆర్ఎఫ్ ఎంప్లాయిస్, యూనియన్ సభ్యులు మొగులయ్య, ప్రకాష్, వెంకటేశం, సత్యం, రమేష్, మోహన్, రవి, వినాయక దాస్, ప్రవీణ్ లతో పాటు హిందూ సంఘాల నాయకులు నర్సింలు, శ్రీశైలం, మాణిక్యం, శ్రీనివాస్, మహేష్, నవీన్, మచ్చేందర్, మోహన్, చెంద్రయ్య, దుర్గయ్య, యాదయ్య, దుర్గన్న, మణికంఠ, పి.రమేష్, ఎస్.రాము, ప్రసాద్, అభిలాష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. కాగా జోగిపేట, చౌటకూర్, వట్టిపల్లి మండల కేంద్రాల్లో భారీ ఎత్తున ఉత్సవ ర్యాలీలు నిర్వహించారు.

**చండిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 19:** చండిలో గ్రామంలో గ్రామ సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విగ్రహ దాత, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వేడుకల్లో భాగంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ ప్రవీణ్ గౌడ్ తన స్వంత ఖర్చుతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాలకవర్గ సభ్యులు, యువకులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.గ్రామంలో శాంతి,ఐక్యత, సేవాభావంతో విజయవంతంగా సాగింది.



**అనంత సాగర్ లో ...**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** స్వతంత్ర భారతం కోసం పోరాడిన గొప్ప మరాఠా యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అనంతసాగర్ మాజీ ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ సెంటర్లో చత్రపతి శివాజీ విగ్రహ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించి గ్రామంలో యువకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింలు ఉపసర్పంచ్, పాండురంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రకాశం,బి ఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షుడు వహీద్, నాయకులు సంగమేష్ గౌడ్, రాములు, అనిల్, శ్రీనివాస్ రెడ్డి, రవి పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో ఘనంగా ..**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 19** వెల్దుర్తి పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ దండెం ఆదర్శ్, ఉప సర్పంచ్ కమ్మరి శ్రావణ్ మరియు ఈవో బలరాం రెడ్డి ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు, స్వరాజ్య స్థాపనకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోయాయని కొనియాడారు. ప్రజల సంక్షేమం, న్యాయపాలన మరియు ధర్మ పరిరక్షణకు ఆయన విశేష కృషి చేశారు.సైనిక శక్తిని బలోపేతం చేసి సముద్ర దళాన్ని కూడా ఏర్పాటు చేసిన తొలి భారత రాజుల్లో శివాజీ ఒకరు.ధైర్యం, నాయకత్వం మరియు దేశభక్తికి ప్రతీకగా శివాజీ మహారాజ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు.ప్రతి ఒక్క యువకుడు శివాజీ అడుగుజాడల్లో నడవాలని వారు ఆకాంక్షించారు. దేశం కోసం, ధర్మం కోసం, ఛత్రపతి శివాజీ చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.

**మొగల్ సామ్రాజ్య పతనాన్ని శాసించిన మరాఠా యోధుడు.**

**బిజెవైఎం మండల ఉపాధ్యక్షులు శివ గౌడ్**

**అల్లాదుర్గం ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి** అల్లాదుర్గం..... భారత మాత ముద్దుబిడ్డ.. మరాఠా యోధుడు చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను అల్లాదుర్గం మండలం చిల్వెర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సనాతన ధర్మ రక్షకుడు, గొప్ప పోరాటయోధుడు, భావితరాలకు దిక్సూచి అయినా చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బిజెవైఎం మండల ఉపాధ్యక్షులు శివ గౌడ్ మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, హిందూ స్వరాజ్య, మరాఠా సామ్రాజ్యం స్థాపనలో గెరిల్లా యుద్ధ తంత్రాన్ని భారత గడ్డకు పరిచయం, చేసి కుల మతాల గోడలను బద్దలు కొట్టి, హిందూ ముస్లింల ఐక్యత ఈ దేశానికి రక్షణ కవచం లాంటిదని,తన రాజ్యంలో సమర్ధులైన వ్యక్తులను మతాలకతీతంగా ఉన్నత పదవులు ఇచ్చి మతసామరస్యాన్ని నెలకొల్పి అఖండ బహుజన సామ్రాజ్యాన్ని నెలకొల్పిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నామని వరన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగప్ప, గ్రామ సర్పంచ్ శశిధర్ రెడ్డి తో పాటు గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

జహీరాబాద్, ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి న్యూస్) పట్టణ పురపాలక సంఘ పరిధిలో ఆర్యనగర్ శివాజీ విగ్రహం నుండి గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. పలు వురు ప్రజాప్రతినిధులు శివాజీ విగ్రహానికి పూల మాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. స్వరాజ్య నినాదాలతో ప్రాంతం మార్మోగింది. పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక సభలు ఏర్పాటు చేసి శివాజీ జీవిత చరిత్ర, స్వరాజ్య స్థాపనలో ఆయన పాత్ర పై ప్రసంగాలు నిర్వహించారు. యువతకు ధైర్యసాహసాలు, స్ఫూర్తిదాయక జీవితం, సమర్థ నాయకత్వ లక్షణాలను వివరించారు. పలు సామాజిక సంస్థలు రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాయి. శివాజీ చిన్న వయసులోనే స్వరాజ్య స్థాపనకు ప్రతిజ్ఞ చేసి, మొఘల్ మరియు ఆదిల్‌షాహీ సామ్రాజ్యాలను ధైర్యంగా ఎదుర్కొన్న మహానేతగా చరిత్రలో నిలిచారు. గెరిల్లా యుద్ధతంత్రంతో శత్రుసేనలను ఓడించి, పరిమిత వనరులతో విశిష్ట విజయాలు సాధించారు. తీరప్రాంత రక్షణకు నౌకాదళాన్ని ఏర్పాటు చేసి భారత నౌకాదళ పితా మహుడిగా ఖ్యాతి పొందారు. నాయకులు తమ సందేశాల్లో శివాజీ ఆశయాలను యువత ఆచరించాలని, స్వాభిమానంతో దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యం, నైతిక విలువలు, సమర్థ నాయకత్వం వంటి లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవరుచు కోవాలని సూచించారు. జయంతి సందర్భంగా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసి, శాంతి యుతంగా వేడుకలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో శోభాయాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. నియోజకవర్గ ఆయా గ్రామాల నుండి శివాజీ అభిమానులు మహిళలు కుర్చీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**సమత పాఠశాలలో ..**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మన్సన్ పల్లి సమత (ప్రవేట్) పాఠశాలలో మహనుభావుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించారు.ఈ కార్యక్రమం శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి పాఠశాలలో ప్రారంభం చేశారు. ప్రధానోపాధ్యాయులు దావల్ రెడ్డి , ఉపాధ్యాయులు శివాజీ మహారాజ్ గారి వీరత్వం, నాయకత్వ లక్షణాలు, పరిపాలనా నైపుణ్యం గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన స్థాపించిన మరాఠా సామ్రాజ్యం భారత చరిత్రలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించిందని తెలియజేశారు.విద్యార్థులు శివాజీ మహారాజ్ జీవిత చరిత్రపై ప్రసంగాలు చేశారు. దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**కల్హే ర్. 19. ఫిబ్రవరి ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లో మహారాష్ట్ర యోధుడు భారత దేశ స్వరాజ్య బంధు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది . భారతీయ జనతా పార్టీ జిల్లా సభ్యుడు సంగమేశ్వర్ మాట్లాడుతూ దేశానికి ఎల్లలేని కీర్తిని పరాయి రాజుల పాలన నుంచి హిందుత్వాన్ని కాపాడిన మొదటి వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని. ప్రతి ఒక్క యువతి యువకుడు ఆయన జీవిత చరిత్రను చదవాలని భిన్నత్వంలో ఏకత్వంలా అందరిని మనల్ని కలుపుకొని స్వరాజ్యస్థాపన కొరకు పోరాడిన యోధుడని తెలిపారు. కే చంద్రయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శివాజీ అడుగుజాడల్లో నడవాలని సహాయం సహకారం సమన్వయం స్వయం శక్తి ముందు చూపు నేను నా దేశం అనే సందేశం ప్రతి ఒక్కరికి ఇచ్చిన మహానుభావుడు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక యువ నాయకుడు సర్పంచ్ కోడి గంగారాం. ఉప సర్పంచ్ పెరుమాళ్ళ మహేష్. చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. స్థానిక యువ నాయకుడు పెరుమళ్ల రాములు మాట్లాడుతూ అంధకారంలో ఉన్న సమాజాన్ని ఉనికిని భారతదేశానికి ఉన్న అవుతన్యాన్ని చాటి చెప్పిన గొప్ప మహా నాయకుడు అని కొనియాడారు. బీజేపీ జిల్లా జాతీయ కార్యనిర్వాహణ సభ్యుడు సంగమేశ్వర రావు మండలానికి చెందిన పలువురు బిజెపి కార్యకర్తలు ప్రముఖ సీనియర్ నాయకులు స్థానికులు యువకులు.. కృష్ణాపురం పండరి. గుమ్మడి రఘు వీర్.యువ నాయకులు పాల్గొన్నారు..

## తైక్వాండోలో సిల్వర్ మెడల్ సాధించిన గంగేరి సంతోష్ కుమార్



కొండాపూర్ ప్రజా జ్యోతి తెలంగాణ స్పోర్ట్స్ మీట్ 2026లో భాగంగా గంగేరి సంతోష్ కుమార్ తైక్వాండోలో సిల్వర్ మెడల్ సాధించారు..హైదరాబాద్ గాచ్చిబౌలిలో ఫిబ్రవరి 16నుండి 21వరకు నిర్వహిస్తున్న 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ 2026లో సంగారెడ్డి జిల్లా యస్. పి. కార్యాలయం ఐ. టీ. కోర్ టీం లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ గంగేరి సంతోష్ కుమార్ తైక్వాండోలో 74 - 80 విభాగంలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి సిల్వర్ మెడల్ సాధించాడు. తైక్వాండోలో సంగారెడ్డి జిల్లాకు సిల్వర్ మెడల్ సాధించిన సంతోష్ కుమార్ ను అధికారులు, పోలీసులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఫ్రిజ్, ఎయిర్ కండిషనింగ్ (ఏసీ) రిపేర్ లో పురుషులకు ఉచిత శిక్షణ

నారాయణఖేడ్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న పురుషులకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఫ్రిజ్ ఉ ఎయిర్ కండిషనింగ్ (ఏసీ) రిపేర్ లో ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి కల్పనా శిక్షణ కేంద్రం డైరెక్టర్ వీ రాజేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో వారు ఈ శిక్షణకు అర్హులు కారు అని తెలిపారు.తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి 19 సం,, నుండి 45 సం,, వయసు గల పురుషులు ఇందుకు అర్హులు, ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత గల సర్టిఫికెట్లు తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డ్, 4 పాస్ ఫొటోలతో సంప్రదించగలరు, సంప్రదించాల్సిన చిరునామా స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం బైపాస్ రోడ్ సంగారెడ్డి. దరఖాస్తులను, 9490103390, 9490129839 కు వాట్సాప్ కూడా చేయవచ్చు, మార్చ్ 6 నుండి 30 రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుంది,శిక్షణ కాలంలో వసతి, భోజనం పూర్తిగా ఉచితం. మెదక్, సంగారెడ్డి జిల్లా వాసులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.పురుషులకు ఫ్రిజ్ ఉ ఎయిర్ కండిషనింగ్ (ఏసీ) రిపేర్లో నైపుణ్య శిక్షణతో పాటు వ్యాపార నిర్వహణ అభివృద్ధి, ఖాతాల నిర్వహణ సంభాషణ శిక్షణ ఉంటుంది. శిక్షణ పూర్తయిన తర్వాత ఫ్రిజ్ ఎయిర్ కండిషనింగ్ (ఏసీ) రిపేర్ కిట్టు ఇవ్వబడునని తెలిపారు.

## ఆరెగూడెం గ్రామంలో యువకుడు అనుమానాస్పద మృతి



వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 19:వెల్దుర్తి మండలంలోని ఆరేగుడెం గ్రామానికి చెందిన కుక్కల జోగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం, బుధవారం రాత్రి భోజనం చేసిన అనంతరం జోగయ్య కుమారుడు కుక్కల తిరుపతి (24) ఇంట్లో మొబైల్ ఫోన్ వినియోగిస్తూ ఉండగా, అర్ధరాత్రి సమయంలో స్టూల్ సమీపంలో అపస్మారక స్థితిలో పడివున్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.యువకుడి మరణంపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు సేవాలాల్ మహారాజ్

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 19: బంజారాలలో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు.గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో దుర్గా మీరా కాలనీ బంజారాలకు కేటాయించిన స్థలం నందు సేవాలాల్ మహారాజ్ 287 జయంతి సందర్భంగా సందర్భంగా సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు చేశారు.. బంజారాల అభివృద్ధి కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని గుర్తు చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలోని మీరా కాలనీలో బంజారాల కోసం కేటాయించిన స్థలాన్ని పరిరక్షించడంలో పటిష్ట చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ, హితబోధ చేశారన్నారు. దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారన్నారు.బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన మహనీయుడని కొనియాడారు. మెదక్ ఆర్డీవో రమాదేవి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, బంజారా సంఘం పూజారులు పాల్గొన్నారు.

# పేదవాడి స్వప్నం సాకారం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం

### నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 19:**శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో గొల్ల అంజయ్య నూతన గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజు రెడ్డి మాట్లాడుతూ,, పేదవాడి సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు,ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరు కావడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ కమలాపూర్ సింగ్,లక్ష్మీకాంతం,నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ సుధీర్ గౌడ్,హాజరై గృహ యజమానిని అభినందించారు. అలాగే శివ్వంపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు,పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి,సీనియర్ నాయకులు బొమ్మిదాల శంకర్,ఉప సర్పంచ్ గొల్ల స్వామి,వార్డు సభ్యులు పిల్లి మధు,తలారి హనుమంతు,గొల్ల బిక్షపతి,రూపుల తండా గ్రామ అధ్యక్షులు రమేష్ నాయక్,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన పి సీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి



కొల్చారం ( ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 19: కిష్టాపూర్ గ్రామంలో పూర్తి అయిన ఇందిరమ్మ ఇల్లు యజమాని లతా సంతోష్ యాదవుల ఆహ్వానం మేరకు గురువారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరై రిబ్బన్ కట్ గృహ ప్రవేశం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగలగరి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నూతన ఇంటి యజమాని లత సంతోష్ యాదవులు రాజు రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు . ఈ కార్యక్రమంల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ తో పాటు చిన్న గణపురం సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, అంసన్పల్లి మాజీ సర్పంచ్ మన్నే శ్రీనివాస్, నాయిని జలాల్పూర్ సర్పంచ్ దేవి సింగ్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండా కృష్ణ, కిష్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్ ,నవీన్, మలికె శేకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ ,వెంకట్, వెంకటేష్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తళారి దుర్గేష్, కోట శ్రావణ్, చిన్న రాయన్న, వెంకట్ నర్సింలు, చిలుక ప్రభాకర్,నాగం రమేష్, కొంగోడు లక్ష్మయ్య, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 19:ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కొత్తపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మరియు బీజేపీ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్,బీజేపీ పార్టీల నాయకులు అంతరం రాములు, ఆశమొల్ల రవి,బొల్లు శ్రీకాంత్,సుండు నర్సిములు, సుండు శ్రీరాములు, సుమారు 30 మంది కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.అలాగే,బీగాల సురేందర్ రెడ్డి,టీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి,పెద్ద గొట్టిముక్కుల సర్పంచ్ మోకాళ్ల నవీన్,కొత్తపేట గ్రామానికి చెందిన ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.చేరిన నాయకులకు ఆవుల రాజిరెడ్డి గారు పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన



కొండాపూర్ ప్రజా జ్యోతి మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేణి నరసింహారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు,ఎంపీడీవో సౌమ్యశ్రీ, ఏఈ పీఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సి. రాంచేందర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఆ ఈ జీఎస్ పథకం ద్వారా రూ.10 లక్షల వ్యయంతో నూతన మహిళా సమాఖ్య భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలకు సొంత భవనం ఏర్పాటు చేయడం ద్వారా వారి సమావేశాలు, కార్యకలాపాలకు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. మాజీ సొసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్,కాంగ్రెస్ నాయకులు గోపాల్, గ్రామ పార్టీ కార్యకర్తలు నాయకులు, డ్వాక్రా సంఘ మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**-స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో క్రమశిక్షణ మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది**

**-మండల విద్యాధికారి పార్వతీ సత్యన్నారాయణ, ప్రధానోపాధ్యాయులు కుంట నర్సింలు**



తూప్రాన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 19: తూప్రాన్ మండలం కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉన్నతాధికారుల పాత్రలను స్వీకరించి పాఠశాల నిర్వహణను స్వయంగా చేపట్టడం విశేషంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఇక్షిత్, కార్తీక్, వినయ్ కుమార్, సుమంత్, సుశాంత్, సోనాక్షి, రిషిక ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించగా, చుక్క కిరణ్మయి ప్రధానోపాధ్యాయురాలిగా, చుక్క రిషి ఎంఇఓగా, మోర చరణ్ డీఈవోగా వ్యవహరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి పార్వతీ సత్యన్నారాయణ హాజరై విద్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, క్రమశిక్షణ మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ప్రత్యేక కార్యక్రమమని తెలిపారు. ఉపాధ్యాయుల కష్టాన్ని అనుభవాత్మకంగా గ్రహించడానికి ఇది మంచి అవకాశం అని, కష్టపడి పనిచేసే తత్వం మరియు లక్ష్యసాధనకు దృఢ సంకల్పం ఈ విధానంతో పెరుగుతుందనిఅయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించినందుకు ప్రధానోపాధ్యాయులు కుంట నర్సింలు ఎంఈవోకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ చుక్క హిమబిందు శ్రీశైలం, ఉపాధ్యాయులు ధనలక్ష్మి తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## విఠలేశ్వరుని లీల జగతికి మోక్షం సర్వప్రాణి సేవ అయనకు ఇష్టం





### గుఱ్ఱపు మచ్చేందర్

నారాయణఖేడ్ పిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) విఠలేశ్వరుని లీల జగతికి మోక్షం అని, సర్వప్రాణి సేవ అయనకు ఇష్టం అని గుఱ్ఱపు మచ్చేందర్ పేర్కొన్నారు. నాగలిగిద్ద మండలం ఏనకపల్లి గ్రామంలోని శ్రీ పాండురంగ విఠలేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న పుణ్య కార్యక్రమంలో జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, గ్రామ ప్రజల సంక్షేమం కోసం తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏనకపల్లి మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పండరి పటేల్,గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, నాయకులు అంజిరెడ్డి, విఠల్ సాగర్, శ్రీకాంత్ రాథోడ్, శంకర్ సాగర్,కాశీనాథ్ స్వామి మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెకానిక్ 'వినూత్న' ఆలోచన.. అద్భుతం!

### ఫ్యాన్‌కే టేబుల్ ఫ్యాన్ అమరిక.. చూసినవారి ప్రశంస

నర్సాపూర్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి) అవసరం ఆవిష్కరణకు తల్లి అంటారు.. సరిగ్గా ఇదే సూత్రాన్ని నమ్ముకున్నాడు ఓ మెకానిక్. వేసవి కాలం ముంచుకొస్తున్న తరుణంలో, తన దుకాణంలో ఉన్న సీలింగ్ ఫ్యాన్ మొరాయించడంతో వినూత్నంగా ఆలోచించి అందరినీ ఆశ్చర్యపరిచాడు.

పై పంకాకు.. కింద పంకా జత! పట్టణంలోని ప్రధాన చౌరస్తా వద్ద ఉన్న సదరు మెకానిక్ షాపులో సీలింగ్ ఫ్యాన్ పని చేయకపోవడంతో ఉక్కపోత పెరిగింది. కొత్త ఫ్యాన్ కొనడమో లేదా బాగు చేయించడమో కాకుండా, తన వద్ద ఉన్న పాత టేబుల్ ఫ్యాన్‌ను నేరుగా సీలింగ్ ఫ్యాన్ రెక్కలకే అమర్చాడు. వైర్ల సాయంతో భద్రంగా కట్టిన ఈ 'హ్యాంగింగ్ టేబుల్ ఫ్యాన్' ఇప్పుడు దుకాణమంతా చల్లటి గాలిని అందిస్తోంది. మెకానిక్ చేసిన ఈ వినూత్న ఆలోచన ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమైంది. దుకాణానికి వచ్చే వారు, అటుగా వెళ్లే వారు ఆ వింత ఫ్యాన్‌ను చూసి "మెకానిక్ ఆలోచన అమోఘం.. అద్భుతం" అంటూ కొనియాడుతున్నారు.





## వీరశైవ లింగాయత్ మహిళ కౌన్సిలర్లకు సన్మానం.

**ఎడ్ల బజార్ సమాజం అధ్యక్షులు గందిగేరాజు**

సదా శివ పేట ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి: పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వీర శైవ లింగాయత్ కులానికి చెందిన 26వ వార్డు కౌన్సిలర్ అపర్ణ శివరాజ్ పాటిల్. 14వ వార్డ్ కౌన్సిలర్ ఉల్లిగడ్డల ఉమారాణి నాగు లను ఎడ్ల బజార్ వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో స్థానిక బసవేశ్వర మందిరంలో అధ్యక్షులు గాంధీగరాజు వారి సభ్యులు శాల్వా పూల దండలు తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు., అధ్యక్షులు గదిగా రాజు మాట్లాడుతూ రానున్న కాలంలో మరింతమంది కౌన్సిలర్లు గెలవాలని కొనియాడారు, ప్రతి ఒక్కరు బసవేశ్వరుడు చూపించిన మార్గంలో పరిపాలన కొనసాగించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సమాజం కార్యనిర్వాక అనిమిశెట్టి జయప్రకాష్ గుణాకర్. కోశాధికారిఅమ్రాధి రాచన్న, వీర మహేందర్, రవి, సురేష్,శేఖర్,రచప్ప,సతీష్, విశ్వనాథ్, లోకేష్,ప్రవీణ్,మల్లేశం, వీరన్న, రేవనప్ప,వైద్యు, మహిళలు అన్నపూర్ణ, పల్లవి, లలిత,కవిత, సవిత,రమా, సంధ్య,సావిత్రి, స్వాతి,అపర్ణ,అర్చన,మంజుల, రాజేశ్వరి, పద్మ,అరుణ, నాగరాణి, ఉమా పాల్గున్నారు. వీర శైవ లింగాయత్ మహిళా కౌన్సిలర్లనుసన్మానించిన సమాజం పెద్దలు గందిగే రాజు.

## కాంగ్రెస్‌లోకి వలసల జోరు..

**హస్తం గూటికి 30 మంది కార్యకర్తలు**

**రాజిరెడ్డి సమక్షంలో చేరిన బిజేపి, బీఆర్ఎస్ నాయకులు**



నర్సాపూర్/ శివంపేట (ప్రజాజ్యోతి) మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన పలువురు బిజేపి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన కీలక నాయకులు రాములు, రవి, శ్రీకాంత్, నర్సిములు, శ్రీరాములుతో పాటు మరో 30 మంది కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, పెద్ద గొట్టిముక్ల సర్పంచ్ నవీన్, కొత్తపేట గ్రామానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి ఘన సన్మానం





**సమస్యలు పరిష్కరించేందు కు కృషి చేస్తా**

**మున్సిపల్ వైస్ చైర్మన్. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్**

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 19: జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించేందు కు కృషి చేస్తానని మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్. మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్ స్పష్టం చేశారు.గురువారం మెదక్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టీ ఎన్ జి ఓ భవన్ లో నూతనంగా వైస్ చైర్మన్ గా ఎన్నికైనందుకు ఘనంగా సన్మానించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ ఇతర కార్యక్రమాలలో చేసిన కృషిని జర్నలిస్టులు కొనియాడారు. రానున్న రోజుల్లో సైతం నరేష్ గౌడ్ పట్టణ ప్రజలతో పాటు, ఇటు జర్నలిస్టుల సంక్షేమానికి కోసం కూడా కృషి చేయాలని కోరారు. జర్నలిస్టు ల సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తానని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ తాను ఏ పదవిలో ఉన్నప్పటికీ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు టీ యు డబ్ల్యూ జె జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి , ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నాగరాజు, గోపాల్ గౌడ్,కామాటికీషన్, రామకృష్ణ గౌడ్,ప్రకాష్, కరణం రామకృష్ణ, సురేందర్ రెడ్డి ,లక్ష్మణ్, శ్యామ్ ,రాము, సంగమేశ్వర్,చింతల్ రమేష్, రియాజ్, వసీమ్, శ్రీనివాస్, గిరి, శ్రీహరి గౌడ్, రాఘవులు, కార్తీక్, సుభాష్, మల్లిఖార్జున్, రఘు,రమేష్ గౌడ్, యాదగిరి,లతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





**-ఎన్.శంకర్, మండల విద్యాధికారి,**

సదాశివపేట ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి: గురువారం రోజున సదాశివపేట మండలం లోని మద్దికుంట లో గల ప్రాథమికోన్నత ఇంగ్లీష్ మీడియం మరియు ఉర్దూ మీడియ ం పాఠశాలలు, పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాల లను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల పెద్దాపూర్ లో వివిధ తరగతులను పరిశీలించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైనన్ని శౌచాలయాలు (టాయిలెట్లు) లేవని,దాతలు ఎవరైనా సాయం చేసేందుకు ముందుకువస్తే, వారి సహకారంతో తీసుకోవాలని హెచ్.ఎం గోపినాయక్ కు సూచించడం జరిగిందని తెలిపారు,మద్దికుంట ఉర్దూ మీడియం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు, అనంతర మద్దికుంట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వివిధ తరగతుల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా డిఈఓ అయాన్, ఎంఈవో నవ్యశ్రీ, హెచ్.ఎం మణికంఠ,విద్యార్థులు బోధన సిబ్బందిగా వచ్చి ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు,తాను మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉంటే టీచర్ అంతకన్నా గొప్ప గౌరవం లేదని,అందుకు తగ్గట్టుగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని తెలిపారు.ఈ రోజు బోధనలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వినయ కుమార్, ప్రధానోపాధ్యాయులు సురేష్, జాకీర్ హుస్సేన్,టీచర్స్, సీఆర్పీలు రాజేశ్వర్, నాగరత్నం మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# అభివృద్ధి పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీకి సాధ్యం

## ఇందిరమ్మండ్ల భూమి పూజ కార్యక్రమంలో సర్పంచ్ జోర్రీ గల తులసి సత్యనారాయణ..



**సదాశివపేట ఫిబ్రవరి 19** ప్రజాజ్యోతి:అభివృద్ధి. పేద ప్రజలసంక్షేమం అధికార కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని నిజాంపూర్ గ్రామ సర్పంచ్ జోర్రీ గల తులసి సత్యనారాయణ గురువారం గ్రామంలో ఏడుగురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి. భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమెమాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి. పేద ప్రజల సంక్షేమ పథకాలు అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కె సాధ్యమన్నారుఎన్నికల్లో ఇచ్చిన. ఆరు గ్యారెంటీలు తప్పకుండా అందజేయడం జరుగుతుందని. గ్రామ అభివృద్ధికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గా రెడ్డి సహాయ సహకారాలతో గ్రామాన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ శైలేందర్ రెడ్డి. సెక్రటరీ ప్రతీక్ కుమార్. వార్డు సభ్యులు నరసమ్మ. అనంత కృష్ణ. కొత్త గొల్ల శేఖర్. లబ్ధిదారులు. పొట్టి రాధమ్మ .కోట సరళ .సాలె పద్మ. సుశీల. దశరథ్. కల్ప గురు పద్మ తదితరులు.



## బస్సు డ్రైవర్లకు వేతనాలు ఇవ్వని రావూస్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

జహీరాబాద్, ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణంలో గల రావూస్ స్కూల్లో బస్ డ్రైవర్స్ కు వేతనాలు ఇవ్వకుండా వేధిస్తున్న, అక్రమంగా తొలగించిన యాజ మాన్యం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ (ఏ.ఎల్.ఓ)కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ డ్రైవర్స్ ను తొలగించడమే కాకుండా వేతనం అడిగితే రేపు అంటూ కాలయాపన చేయడమే కాదు వేతనాలు అడగడానికి వెళ్లిన కార్మికులను దబాయిస్తూ బెదిరించడం కూడా జరుగుతుందని ఇది సరైన పద్ధతి కాదని తక్షణమే వేతనాలు ఇప్పించాలని వేతనాలు యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఏ/ఓ ప్రతినిధులకు ఫోన్లో సంప్రదించగా రెండు రోజుల్లో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని, రెండు రోజులు వేచి చూడాలని ఏ/ఓ కు చెప్పడం జరిగిందీ. యాజమాన్యం ప్రతి నిధులు చెప్పిన ప్రకారం వేతనాలు వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ధనరాజ్, సిఐటియు నాయకులు, రవి, డ్రైవర్లు రాము తదితరులు పాల్గొన్నారు.

## అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తిని రక్షించిన కల్హేర్ సర్పంచ్ కోడి గంగారం

కల్హే ర్. 19.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి... సంగారెడ్డి జిల్లాలోని మండల కల్హే ర్ కేంద్రమైన లో ఈరోజు స్థానిక సర్పంచ్ కోడి గంగారాం రోడ్డుకు ఒకవైపున పస్మానిక స్థితిలో పడి ఉన్న వ్యక్తిని గమనించి వెనువెంటనే స్పందించి తక్షణ సహాయక చర్యలు ప్రారంభించి108 వాహనాన్ని పిలిపించి ఆ వ్యక్తిని స్థానిక ఆసుపత్రికి తరలించడం జరిగింది . అపస్మా రక స్థితిలో పడి ఉన్న వ్యక్తి యొక్క వివరాలను ఆ వ్యక్తి కోరుకున్న తర్వాత పొరుగు జిల్లా కామారెడ్డి బీర్కూరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన గంగారం గా గుర్తించడం జరిగింది ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలబడగా అతనికి సంబంధించిన వ్యక్తులు గాని బంధువులు గాని స్థానిక సర్పంచ్ను లేక సమీప పోలీస్ స్టేషన్ సంప్రదించి తీసుకెళ్లగలరని తెలియచేయుచున్నారు. మండలంలో మండలంలోని ప్రజలు తక్షణము స్పందించి సహాయ చర్యలు అందించిన కోడి గంగారం కల్హే ర్ సర్పంచ్ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నట్లుగా సాయం చేసి అందరి మనుషులను దోచుకున్న యువ నాయకుడు కల్హే ర్.సర్పంచ్ స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



# మన సమాజం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు

## వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్ స్వామి..



సదాశి వపేట ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి: మన సమాజం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో తద్కం కార్తీక్ సహకారంతో కోహిర్ మండలంలోని రాజనెల్లి గ్రామంలోని ఒక ఆడపడుచు వివాహానికి గురువారం పుస్తె మెట్టెలు అందజేసినట్లు మన సమాజం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్ స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 2017లో ఒక వాట్సాప్ గ్రూప్ గా ఏర్పడి 2018లో మన సమాజం ఫౌండేషన్ రిజిస్ట్రేషన్ చేయించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, రాత పుస్తకాలు, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ, అత్యవసర సమయంలో రక్తదాన కార్యక్రమం పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు అన్నారు.ఫౌండేషన్ లో ఉన్నటువంటి సభ్యులు అందరూ కలిసికట్టుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమంలో నిర్వహిస్తామని అన్నారు.ఈరోజు కార్యక్రమంలో మన సమాజం ఫౌండేషన్ గౌరవ సభ్యులు దిలీప్, విజయ్ స్వామి,సందీప్, మడివాలయ స్వామి, ప్రవీణ్ గౌడ్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## కే వెంకటాపూర్ గ్రామాన్ని అన్ని రంగంలో అభివృద్ధి చేస్తా



పెద్ద శంకరంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19: వెంకటాపూర్ గ్రామంలో ఏ సమస్య ఉన్న దాని వెంటనే పరిష్కించి దాని వెంటనే మురికి కాలువలు గాని వీధి దీపాలు గాని మంచినీటి గాని ఇంకా ఏ సమస్యలు ఉన్న వెంకటాపూర్ దశ దిశగా మార్చానని సర్పంచ్ ఎర్రల విట్టల్ హామీ ఇచ్చారు అలాగే డ్రక మహిళ సంఘం సి ఎ కు తీర్మానం ఇచ్చారు అలాగే గ్రామపంచాయతీ లేక బీసీ కమిటీ హాల్ లోనే గ్రామ సభలు గానీ బాడీ మీటింగులు గాని బీసీ కమిటాలనే కొనసాగుతున్నాయి అది త్వరలో గ్రామపంచాయతీ బిల్డింగును నిర్మిస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు

## 11వ వార్డులో చురుకుగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ లకు సన్మానం



సదాశివపేట ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి:మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను బలోపేతం చేసి గెలుపు కోసం కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు మండల బిసి సెల్ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ దుర్గం బోయినికృష్ణ. జంజీరాల విజయ్.కుమార్ల ను గురువారం11వ వార్డు కౌన్సిలర్ వైద్యం ప్రియాంక పవన్ వారిని మర్యాద పూర్వకంగా శాలువా పూలదండలతో సన్మానించారు ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కౌన్సిలర్ గెలిపే లక్ష్యంగా కృషిచేసిన పార్టీ ఇంచార్జ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.. 11వ వార్డు ఇన్చార్జ్ డి కృష్ణ మాట్లాడుతూ కౌన్సిలర్ ఎన్నికలలో పార్టీ ఆదేశానుసారం 11వ వార్డు ఇన్చార్జిలుగా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయడం జరిగిందని. కౌన్సిలర్ గా గెలుపొందిన వైద్యం ప్రియాంక పవన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంచార్జను నియమించిన టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కి సి డి సి చైర్మన్ రామిరెడ్డి కి మండల అధ్యక్షులు సిద్ధన్నకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సన్మానించిన వారిలో మార్కెట్ డైరెక్టర్ శంకర్ . మరియు చాపల సంగం వైస్ ప్రెసిడెంట్ సుధాకర్. నర్సింలు .జనార్దన్. పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ ను సన్మానించిన ఎడ్ల బజార్ వీరేశైవులు.



సదాశివపేట ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి: పురపాలక సంఘం మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ ను స్థానిక బసవేశ్వర మందిరంలోగురువారంవీరశైవ సమాజం ఎడ్ల బజార్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు గంధిగ రాజు వారి సభ్యులు శాల్వా పూలదండలతో ఘనంగాసన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో కోశాధికారి అమ్మాది రాచన్న సలహాదారు వీర మహేందర్ మాజీ అధ్యక్షులు అనిమిశెట్టి మల్లేశం రవి సురేష్ శేఖర్ రచప్ప విశ్వనాథ్ సతీష్ మల్లేశం వీరన్న. మున్సిపల్ చైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ సన్మానించిన వీర శైవులు.